క్లుప్తంగా

'ఫ్యామిలీ ఫిజీషియన్'తో వైద్యం చేరువ



నగరూరులో వైద్య సేవలు అందిస్తున్న వైద్యుడు అప్పయ్య

యాడికి: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో ప్రజలకు వైద్యం చేరువైందని రాయలచెరువు పీహెచ్‌సీ వైద్యాధికారి అప్పయ్య అన్నారు. నగరూరులో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. రోగులు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో నడవలేని, మంచాన పడిన రోగుల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. రాయలచెరువు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



స్థానికులతో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్షవర్ధనరెడ్డి

తాడిపత్రి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన గన్నెవారిపల్లికాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. అర్హులకు పథకాలు రాకుంటే సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని, వారి నుంచి సమాధానం రానప్పుడు నేరుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్, పలు గ్రామాల సర్పంచులు, కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రదీప్‌రెడ్డి, రాంశేఖర్, ప్రభాకర్, గురుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు ప్రోత్సాహకాలు

పెద్దపప్పూరు: జూటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు గౌతమికి రూ.8 వేలు, నారాయణమ్మకు రూ.6 వేలను తాడిపత్రి పెన్నర్స్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. సంఘం అధ్యక్షుడు కత్తి లక్ష్మీనారాయణరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న అర్చకులు, ఉద్యోగులు

గుంతకల్లు రూరల్: అర్చకులు వయోపరిమితిని రద్దు, ఆలయ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచడంతో కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు, ఉద్యోగులు గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు, ఏఈవో ధనుంజయ, అర్చకులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. సీఎంతోపాటు, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమిషనర్ రాము సత్యానారాయణ, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, దేవదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ ముఖ్య అర్చకులు రాఘవాచార్యులు, అనంతాచార్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీని లాభాల బాటలో నడిపించండి



ఉద్యోగులకు చెక్కు అందిస్తున్న డీఎం శంకర్, ఏడీఎం నందిని

తాడిపత్రి అర్బన్: ఆర్టీసీని లాభాల బాటలో నడిపించాలని డీఎం జీఎల్. శంకర్ కోరారు. గురువారం తాడిపత్రి డిపోలో జూన్ నెల ఆదర్శ ఉద్యోగులకు పురస్కారాలు అందించారు. ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు ప్రశంసాపత్రాలతో పాటు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రయాణికులను కోరిన చోట ఎక్కించుకుని, కోరిన చోట దింపాలన్నారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ నందిని, డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్‌వైజర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు వెళ్లి బయోమెట్రిక్ వేసి..

పుట్లూరు: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందించాలనే లక్ష్యంతో వలంటీర్లు నిత్యం విధులు నిర్వహిస్తున్నారు. 2021లో వైఎస్సార్ చేయూత కింద లబ్ధి పొందాల్సిన వరలక్ష్మి అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా ఆమె ఆ పథకానికి అర్హత పొందటానికి పుట్లూరు మండలం చింతకుంట వలంటీర్ భైరవప్రకాష్‌రెడ్డి అక్కడికి వెళ్లి బయోమెట్రిక్ వేయించారు. అతను నాకెందుకు సమస్య అని భావించి ఉంటే ఆ మహిళ వైఎస్సార్ చేయూతకు దూరమయ్యేవారు. అలగే కరోనా లాక్‌డౌన్ సమయంలో ధైర్యంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారికి కావాల్సిన నిత్యావసర సరుకులను సమకూర్చారు వలంటీర్.



హైదరాబాద్‌కు వెళ్లి లక్ష్మీదేవి అనే మహిళతో బయోమెట్రిక్ వేయిస్తున్న వలంటీర్ భైరవ ప్రకాష్‌రెడ్డి

వలంటీర్లకు వందనం

ప్రాణాలకు తెగించి ప్రజాసేవ

గుంతకల్లు రూరల్: కరోనా మహమ్మారి పేరు వింటే ఇప్పటికీ వెన్నులో వణుకు పుడుతుంది. ప్రజలు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని భయంతో బిక్కుబిక్కుమంటూ కాలాన్ని వెల్లదీసిన రోజులవి. అలాంటి సమయంలో గుంతకల్లు మండలంలోని గుండాలతండా గ్రామానికి చెందిన వలంటీర్ సునిత తన ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజా సేవకు పూనుకుంది. ఉదయం లేవగానే కరోనా రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవడం, వారికి అవసరమైన మందులు, వంటకు అవసరమైన సామగ్రిని అందజేసేది. అప్పట్లో కరోనా బారిన పడి కోలుకున్న వారు ఇప్పటికీ వలంటీర్ సునీత సేవలను గుర్తు చేసుకుంటూ ఆమెను అభినందిస్తున్నారు.



కరోనా సమయంలో రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న వాలెంటీర్ సునీత

వలంటీర్ మా కుటుంబ సభ్యుడిలా మారాడు



వలంటీర్ వచ్చిన తర్వాత మా కుటుంబానికి ఎంతో ప్రయోజనంగా మారింది. ప్రతి విషయాన్ని ఇంటి వద్దకు వచ్చి తెలియజేయడంతో పాటు ప్రభుత్వ పథకాలకు అవసరమైన పనులను ఆయనే దగ్గరుండి చేయిస్తున్నారు. నాకు అనారోగ్యం కలిగిన సమయంలో వైఎస్సార్ చేయూత పొందలేనని అనుకున్నా. 2021 డిసెంబర్ 29న ఉదయాన్నే ఆసుపత్రి వద్దకు వచ్చి నాతో ఆ పథకం కోసం బయోమెట్రిక్ వేయించారు. వలంటీర్ మా కుటుంబ సభ్యుడిలా భావిస్తాం. - వరలక్ష్మి, చింతకుంట

సొంత తల్లిలా చూసుకుంది



కరోనా సమయంలో చదువుకోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన నా ఇద్దరు కొడుకులు అక్కడే ఉండిపోయారు. దీంతో నేను నా భర్త సంధ్యానాయక్ మాత్రమే ఇంట్లో ఉండేవాళ్లం. అదే సమయంలో నాకు కరోనా సోకడంతో నాభర్తను కూడా దూరంగా పెట్టారు. ఆ సమయంలో చుట్టుపక్కల వాళ్లు మా ఇంటివైపు చూడటానికి కూడా భయపడేవారు. దీంతో నేను చాలా భయపడిపోయాను. ఆ సమయంలో వలంటీర్ సునిత రోజూ అవసరమైన మందులు, వండుకోవడానికి అవసరమైన సరుకులు తెచ్చి ఇచ్చేది. నన్ను సొంత తల్లిలా చూసుకుంది. - వీ.మల్లమ్మ, గుండాల తండా

నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

పుట్లూరు: మండలవ్యాప్తంగా పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గురువారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తల్లి జొన్నలగడ్డ నిర్మలాదేవి, తనయుడు ఆలూరు విరాట్ నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఈఓఆర్డీ ఆనంద్, సర్పంచ్ ఓబుళేసు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, మానుకింద రవి పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

పుట్లూరు: నారాయణపల్లి సమీపంలో గురువారం ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వెంకటప్రసాద్ తెలిపారు. వారి నుంచి రూ.5,300 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

యాడికి: చిక్కేపల్లె వద్ద గురువారం ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు చేసినట్లు ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. రూ48,100 నగదు, 8 బైక్‌లు,2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

డిసెంబర్ కల్లా ఇళ్ల నిర్మాణాలు పూర్తవ్వాలి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: జగనన్న లే ఔట్‌లో ఇళ్లను డిసెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పిన్నేపల్లె రహదారిలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పచ్చారుమేకలపల్లె రహదారిలో 100, పిన్నేపల్లె రహదారిలో 354 మంది అర్హులకు ఇంటి స్థలాలతో పాటు పట్టాను మంజూరు చేసి గృహాల నిర్మాణానికి రూ 1.80 లక్షలను అందజేస్తున్నారన్నారు. వీటికి తోడు సిమెంట్, ఇసుక, ఐరన్‌ను రాయితీపై అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఆయా లే ఔట్లలో 100 ఇళ్ల వరకు నిర్మాణాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆర్థికస్థోమత లేని మరో 200 మంది ఇళ్లు నిర్మించుకోలేక పోతుండటంతో అటువంటి వారు డ్వాక్రా గ్రూపులో ఉంటే రూ.35 వేలు రుణం బ్యాంకులు ఇస్తున్నాయన్నారు. ఈ మొత్తాన్ని ఎంపీడీఓ అకౌంట్‌లోకి లబ్ధిదారులు వేస్తే కాంట్రాక్టర్ ద్వారా త్వరగా జగనన్న ఇళ్లు డిసెంబర్ 15 నాటికే నిర్మించి పేదలకు ఇళ్లు అందిస్తామని హౌసింగ్ పీడీ కేశవనాయుడు తెలిపారు.



జగనన్న ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

దీంతో లబ్ధిదారులు కాంట్రాక్టర్ ద్వారానే ఇళ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపారు. కాలనీలో గృహ లబ్ధిదారులకు నీటితో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బోరుబావిని ఎమ్మెల్యే స్విచ్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు అనురాధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, డీటీ బాలమ్మ, హౌసింగ్ డీఈ షాషావలి, ఏఈ ప్రశాంత్ కుమార్, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈఓ ఎర్రిస్వామి, ఆర్‌ఐ ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

జగనన్న విజయాన్ని ఎవరూ ఆపలేరు

- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ అపలేరని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం బ్రాహ్మణపల్లి, ఈశ్వరపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి గడపకూ వెళ్లి నాలుగేళ్లలో ప్రజలకు అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలను సీఎం జగన్ తెలుసుకొని వారి ఇళ్ల వద్దకు వలంటీర్లను పంపి సేవలు అందిస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్‌కు దమ్ము, ధైర్యం ఉంటే సింగిల్‌గా పోటీ చేయాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఐరన్ లెగ్ నారా లోకేష్ పాదయాత్రతో వరుణుడు వెనక్కు వెళ్లిపోయాడని విమర్శించారు. ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్ల పట్ల పవన్ కళ్యాణ్ తప్పుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ



బ్రాహ్మణపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు సుమలత, మోటా పాపన్న, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్, స్థానిక నాయకులు రాజశేఖర్, లక్ష్మిరెడ్డి, సంజీవరెడ్డి, పెద్దన్న, హనుమేష్, గంగాధర్, పుల్లయ్య, స్టోర్ డీలర్ రమేష్, సూరియాదవ్, వీరాంజనేయులు, పంగా రామాంజనేయులు, సూర్యనారాయణ, సుధాకర్, పాల్ లాల్ స్వామి, విశ్వనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మోటా నగేష్, దేవా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ జలకళ' బోర్లు ప్రారంభం

గుత్తి రూరల్: ఊబిచెర్ల గ్రామంలో 'వైఎస్సార్ జలకళ' కింద రైతులు రామాంజనేయులు, రామచంద్రారెడ్డి పొలాల్లో బోర్లను గురువారం ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సీఎం జగన్ ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. పొలాల్లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ పెద్ద మొత్తం వెచ్చించి రైతులు బోర్లు వేయించుకోలేక ఇబ్బందులు పడేవారన్నారు. గమనించిన సీఎం జగన్ మండలానికి ఒక బోర్‌వెల్ వాహనాన్ని పంపి రైతుల పొలాల్లో ఉచితంగా బోర్లు వేయిస్తున్నారన్నారు. వైఎస్సార్ జలకళ పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.



బోరు ప్రారంభిస్తున్న ఎంపీపీ విశాలాక్షి, నాయకులు

సర్పంచ్ చిందంబరి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రామరంగారెడ్డి, వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా జగనన్న సురక్ష



మహిళకు ధృవపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం అభాగ్యులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 5,6,24,34 వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వైవీఆర్, చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ పలువురికి ధ్రువీకరణపత్రాలను అందజేశారు. కుల,మత,వర్గ పార్టీలకతీతంగా లంచాలకు, వివక్షకు తావివ్వకుండా జనరంజక పాలన కొనసాగిస్తున్న జగనన్నను నిండుమనస్సుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నేతలు గుప్పిస్తున్న మోసపూరిత హామీలు, మాయ మాటలను నమ్మిమోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు భాస్కర్, చెన్నమ్మ, సుమోబాషా, పట్టణ సచివాలయాల కన్వీనర్ జింకల రామాంజినేయులు, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్.మోహన్, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, మున్సిపల్ ఆర్‌ఓ నాసిర్‌హుసేన్, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: కరిడికొండ గ్రామ సచివాలయంలో సర్పంచ్ కర్లకుంట రమేష్‌బాబు అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరిడికొండ గ్రామ సచివాలయ పరిధిలోని కరిడికొండ, బాచుపల్లి గ్రామాల్లో 487 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు కాశీం, వైఎస్సార్‌సీపీ నాయకులు మునగాల శివ, బాల రంగయ్య, ఆనంద్, కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.

పామిడి: ఎద్దులపల్లిలో సర్పంచ్ జీ వెంకటరమణమ్మ అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ హాజరై పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ సుధాకర్‌శర్మ, ఆర్‌ఐ క్రాంతికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు నీలం సాయినాథ్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, ప్రసాద్, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: పసలూరులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మీనాయక్ 412 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచు హేమసుందర్‌రెడ్డి, ఈఓఆర్డీ కమాలాబాయి, సెక్రటరీ తిరుమలరెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ అమరనాథ్‌రెడ్డి, స్థానిక నేతలు మహేష్ రెడ్డి, పురుషోత్తం, రాజశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రాంబాబు, అశోక్‌కుమార్‌నాయుడు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: తిమ్మాపురం, నక్కనదొడ్డి గ్రామాల్లో గురువారం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 335 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మండల స్పెషలాఫీసర్ మధుసూదన్‌రావు, ఎంపీడీఓ వెంకటరమణప్ప తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీలోని 3వ వార్డు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 532 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్ పర్సన్లు బిందె వరలక్ష్మి, కౌన్సిలర్లు ఖాజాఖాన్, రాజేశ్వరి, వరదరాజులు, వెంకట సుబ్బయ్య, గుత్తి టౌన్ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, 6వ వార్డు ఇన్‌చార్జ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: కోమటికుంట్ల, బాలాపురం గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందించారు.

బుక్కరాయసముద్రం: గోవిందంపల్లి సచివాలయంలో సర్పంచ్ రాములమ్మ అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురికి సర్టిఫికెట్లు అందించారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ విజయభాస్కర్, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఎంపీటీసీలు ఎర్రినాగప్ప, సుజాత, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ముసలన్న, మండల కన్వీనర్ అంకే నరేష్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: యర్రగుంట్ల,శిరివరం గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి, తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీ ఓ తేజోత్స్న ఆయా గ్రామాల్లో 667 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. సర్పంచులు జగన్నాథ్, శంతప్ప, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, సీఎస్‌డీటీ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: మండలంలోని ఉల్లికల్లు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ నిర్మలాకుమారి పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. తహసీల్దార్ ఈశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నేత పరంధామరెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రి: మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలోని నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా 380 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సమగ్రాభివృద్ధి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : సంక్షేమ పథకాలతో సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్ష్మంపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే 611 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. దాదాపు 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో నకిలీ రిజిస్ట్రేషన్ వాహనాలతో మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడిన ఒక దొంగ బాబా తిరుగుతూ ప్రభుత్వంపై బురద జల్లుతున్నాడని, అలాంటి దొంగల నమ్మి మోసపోవద్దన్నారు. మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదరించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, హరికృష్ణారెడ్డి, సత్యంరెడ్డి, ప్రత్యేక అధికారి వెంకటరమణ, సచివాలయ మండల కన్వీనర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు సరుకుల పంపిణీ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని అనురాగ వృద్ధాశ్రమానికి ఇన్నర్‌వీల్ క్లబ్ వారు గురువారం నిత్యావసరాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు రకాల ఆటపోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి వరలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఫుట్ పెట్రోలింగ్

తాడిపత్రి అర్బన్: శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తాడిపత్రి డీఎస్పీ సీఎం.గంగయ్య తెలిపారు. గురువారం సాయంత్రం పట్టణ ఇన్‌చార్జ్ సీఐ శంకర్‌రెడ్డి, రూరల్ సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ముఖ్య ప్రదేశాల్లో వివిధ అసాంఘిక కార్యకలాపాల నివారణకు ఫుట్ పెట్రోలింగ్ ఎంతో దోహదపడుతుందన్నారు. విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు.



మెయిన్‌బజార్‌లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గుత్తి: గుత్తి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ ఢిల్లీశ్వరి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. నరసాపురంలో వర్కర్(అంగన్వాడీ కార్యకర్త) పోస్టు, గుత్తి ఈద్గా వీధి, కాల్వగడ్డ-2, స్వీపర్స్ కాలనీ, జక్కల చెరువు ఆర్‌ఎస్, గుంతకల్లు ఏసీఎస్ మిల్లు ప్రాంతంలో ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు దారులు స్థానికులై పదో తరగతి చదివి ఉండాలని తెలిపారు. అర్హత కలవారు ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని మూడు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ సాజిదాబేగం గురువారం తెలిపారు. తాడిపత్రి మండలం వీరాపురం, యాడికి మండలం ఎం.కొట్టాలపల్లి, పెద్దవడుగూరు మండలం విరుపాపురంలో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

శింగనమల: శింగనమల, నార్పల ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓలు ఉమాశంకరమ్మ, భారతి తెలిపారు. శింగనమల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో శింగనమల మండలం రఘునాథపురం అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, రఘునాథపురం, గార్లదిన్నె-1లో అంగన్‌వాడీ హెల్పర్లు పోస్టులు, నార్పల ఐసీడీఎస్ ప్రాజెక్టులో నడిమిపల్లి(ఎస్టీ) మినీ అంగన్‌వాడీ పోస్టు, జంగంరెడ్డిపల్లి, పులసలనూతల, తిక్కస్వామి వీధి-1, తిక్కస్వామి వీధి-2 అంగన్‌వాడీ హెల్పర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తులను సీడీపీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

గుత్తి: పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం మండల కార్యదర్శి రామదాసు, సీనియర్ నాయకులు మాబు, రమేష్ మాట్లాడుతూ తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరలో అఖిల పక్ష నాయకులతో కలిసి తాగునీటి సమస్యపై ఉద్యమిస్తామన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

గుత్తి: గ్రామస్థాయిలో రైతులకు ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయాధికారులను ఏడీఏ వెంకటరాముడు ఆదేశించారు. పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో వ్యవసాధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్‌లో విత్తనాలు వేయని రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు ఆర్‌బీకె సిబ్బందికి ఇండెంట్ ఇవ్వాలన్నారు. పీఎం కిసాన్ ఈ-కేవైసీ త్వరగా పూర్తి చేయాలని, పొలం బడి కార్యక్రమానికి సంబంధించి శిక్షణ ఇవ్వాలన్నారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని పత్తికొండ రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సెబ్ పోలీసులు గురువారం గోపాల్ అనే వ్యక్తి నాటుసారాను తరలిస్తుండగా పట్టుకున్నారు. నిందితుడి నుంచి 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

తాడిపత్రి అర్బన్: ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పెద్దవడుగూరు మండలంలో మోదీ 9 ఏళ్ల పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మానికింద రామాంజనేయులు, అనంత రామకృష్ణారెడ్డి, వెంకటరమణ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

పుట్లూరు: మహిళను వేధిస్తున్న భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటప్రసాద్ తెలిపారు. వివరాలు.. కడవకల్లు గ్రామానికి చెందిన నాగసులోచనకు పెద్దపప్పూరు మండలం నరసాపురం గ్రామానికి చెందిన నరేష్‌కు ఆరేళ్ల క్రితం వివాహమైంది. కొంత కాలంగా భర్త నరేష్‌తో పాటు అత్త, మామలు వేధిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలియజేశారు.

కారు దగ్ధం

తాడిపత్రి: కోమలి గ్రామ సమీపంలో తాడిపత్రి - పెద్దపప్పూరు రహదారిపై బుధవారం రాత్రి కారు దగ్ధమైంది. ఫైర్ ఎస్‌ఐ మోహన్‌బాబు తెలిపిన వివరాలు..యర్రగుంటపల్లికి చెందిన పచ్చిపాల మునిశివ తన స్నేహితుడు రాజేష్‌తో కలిసి పెద్దపప్పూరు మండలం సింగనగుట్టపల్లికి పని నిమిత్తం కారులో బయలుదేరారు. కోమలి సమీపంలోకి రాగానే ఉన్నట్టుండి కారు ఇంజిన్‌లో నుంచి పొగలు రావడంతో పాటు మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ఇద్దరు కారు నుంచి బయటకు దూకేశారు. తాడిపత్రి ఫైరింజన్ సిబ్బంది మంటలు ఆర్పేశారు. అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది.

వ్యక్తి అరెస్టు

యాడికి: గత నెల 25న నిట్టూరులో పునాది విషయంపై గ్రామానికి చెందిన నాగేశ్వరరావుపై వెంకటరమణ పికాసితో దాడికి పాల్పడిన సంగతి విదితమే. గురువారం వెంకటరమణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.